

చేగుర్తిలో మంత్రి గంగులను సన్మానించి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



చేగుర్తిలో మంత్రి గంగులకు మంగళ హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ, నాయకులు

# మంత్రి గంగులకు ఘన స్వాగతం

కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి, నల్లగుంటపల్లి గ్రామాలతో పాటు నగరంలోని 9, 11, 32వ డివిజన్లలో శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగులకు మహిళలు, నాయకులు మంగళహారతులతో స్వాగతం పలికి, మద్దతు ప్రకటించారు. రాంపూర్‌లోని పోచమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

**-కార్పొరేషన్, నవంబర్ 4**




కరీంనగర్‌లోని పోచమ్మవాడలో మంత్రి గంగుల కమలాకర్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

# కార్యకర్తలే పార్టీకి కొండంత బలం

- కారు గెలుపులో బూత్ కమిటీలు కీలకం
- మ్యానిఫెస్టోతో పాటు చేసిన అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేయాలి
- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ
- మల్కపేటలో కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం

కోనరావుపేట, నవంబర్ 4: బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత బలమని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. శనివారం మల్కపేటలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గెలుపులో పార్టీ బూత్ కార్యకర్తలే కీలకమన్నారు. ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరిస్తూ, అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయలన్నారు. పార్టీ గెలుస్తేనే అందిరికీ గౌరవం దక్కుతుందని తెలిపారు. మల్కపేట బిడ్డగా అందరినీ కడుపులో పెట్టుకుంటాని చూసుకుంటానని ఉద్ఘాటించారు. ఏ ఎన్నికల్లో ఒక్కసారి తనను ఆశీర్వాదించి భార్టీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, జిల్లా సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్కెఫెడ్ డైరెక్టర్ నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్, సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవరెడ్డి ఉన్నారు.



మల్కపేటలో నిర్వహించినసమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు



మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# దళితులు ఎదగడం 'బండి'కి ఇష్టం లేదు

- ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశానికే ప్రమాదకరం
- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం

తెలంగాణచౌక్, నవంబర్ 4: ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశానికే ప్రమాదకరమని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జల కాంతం ఆరోపించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీజేపీకి దేశాన్ని పాలించే అర్హత లేదన్నారు. ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆదివాసి, గిరిజన, దళితులపై ఎన్నో దాడులు జరిగాయన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులు ఎదగడం ఎంపీ బండి సంజయ్‌కి ఇష్టం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికే బహిరంగ సభ నిర్వహించినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, కుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, సుద్దాల లక్ష్మణ్, ఆనందరావు, కొండ్ర స్వరూప, కల్పన, లత తదితరులు పాల్గొన్నారు.



వేదికపై మాట్లాడుతున్న ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జల కాంతం

## మూడోసారి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేద్దాం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 4: కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయా లని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు, ఉద్యోగుల జీవనప్రమాణాలు పెరిగాయన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్‌ను మరోసారి సీఎంగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## బాలుడు ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు

వేములవాడ, నవంబర్ 4 : వేములవాడ పట్టణంలోని బోయినపల్లి బాలుర గురుకుల పాఠశాల నుంచి 9వ తరగతి విద్యార్థి వికాస్ పాఠశాల నుంచి వెళ్లిపోగా పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు. సిరిసిల్లకు చెందిన విద్యార్థి దసరా సెలవుల తర్వాత అక్టోబర్ 29న తండ్రి పాఠశాల తీసుకొచ్చి వదిలి వెళ్లాడు. అతడు వెళ్లిన వెంటనే గంట తర్వాత విద్యార్థి పాఠశాలలో అదృశ్యం కాగా సీసీ పోటీల ద్వారా పాఠశాల నుంచి వెళ్లిపోయినట్లు నిర్ధారణకు వచ్చిన ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు విద్యార్థి ఇంటికి చేరుకోకపోవడంతో విచారణ చేపట్టిన పోలీసులు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డితో కూడిన బృందం బాలుడి ఆచూకీ కోసం గాలిస్తోంది. సదరు విద్యార్థి వాహనాలను లిఫ్ట్ అడుగుతూ సిరిసిల్ల బస్టాండ్ వరకు చేరుకున్నట్లుగా తెలిసింది. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడనేది తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా బాలుడి ఆచూకీ కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. దర్యాప్తును వేగవంతం చేస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకుల చేరిక



బీజేపీ నాయకుడికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేషన్, నవంబర్ 4: నగరంలోని పలువురు బీజేపీ నాయకులు చింతల కిషన్, దిండిగాల మధు, రమేశ్‌తో పాటు యువకులకు శనివారం సాయంత్రం మంత్రి నివాసంలో మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు పార్టీలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణచౌక్, నవంబర్ 4: నగరంలోని 12వ డివిజన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలార్‌కు మద్దతుగా పార్టీ నాయకులు సత్యనారాణ యాదవ్, రవీందర్ యాదవ్, సందవేణి గీతాంజలి యాదవ్ శక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించారు.

## నేడు రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనం

తెలంగాణచౌక్, నవంబర్ 4: నగరంలోని బృందావన్ గార్డెన్‌లో భగత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉదయం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు సంది అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కోశాధికారి జలపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రెండో రోజు నాలుగు నామినేషన్లు

కలెక్టరేట్, నవంబర్ 4: జిల్లాలో రెండోరోజు శనివారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. కరీంనగర్‌లో 1, హుజూరాబాద్ 3 నామినేషన్లు వచ్చినట్లు పేర్కొన్నారు. మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో ఒక నామినేషన్ కూడా రాలేదని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టరేట్, నవంబర్ 4: ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ప్రతినిధి గొల్లపల్లి శ్రీకాంతాచారి పేర్కొన్నారు. ఓటు హక్కు సద్వినియోగంపై శనివారం నగరంలోని కశ్మీర్‌గడ్డ రైతుబజార్, ఉమెన్స్ కళాశాల వెనుక దారిలో, జడ్పీ క్వార్టర్స్ సమీపంలో అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రగతిని నిర్దేశించేందుకు ఓటు వజ్రాయుధమని, దీనిని వినియోగించుకోవడం ప్రతి ఓటరు బాధ్యత అని అన్నారు. ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటరు ఐడీ కార్డులను ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చని వెల్లడించారు. కళాప్రదర్శనల్లో కళాకారులు దుర్గం మురళి, ఒల్లాల వాణి, సోనీ పటేల్, పుల్ల శ్రావన్, చిలుముల రాధ, గసికంటి సంధ్య, పంతంగి అర్చన, కంసాని ఉదయం పాల్గొన్నారు.





రైతు బజార్‌లో కళాప్రదర్శన ఇస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులు